COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 29 ఆగష్టు, 2020.

చిత్తూరు జిల్లా సోమల మండలం బండకాపల్లె దళితవాడకు చెందిన ఓం ప్రతాప్ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ రీత్యా ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, దోషులను శిక్షించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. విశాఖ జిల్లా పెందుర్తి సమీపంలోని సుజాత నగర్‌లో దళిత యువకుడు వర్రి శ్రీకాంత్ శిరోముండనం కేసులో దోషుల్ని కఠినంగా శిక్షించాలి. ఈ రెండు ఘటనల్లోనూ బాధితుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతోంది.

పాలకపార్టీ నాయకుల వేధింపుల పర్యవసానంగానే ఓం ప్రతామ్ మృతిచెందాడని వార్తలొచ్చాయి. సినీ రంగానికి చెందిన ప్రముఖ వ్యక్తి ఇంటివద్దనే శ్రీకాంత్‌కు శిరోముండనం జరిగింది. రాష్ట్రంలో రోజు రోజుకూ దళితులపై వేధింపులు పెరుగుతున్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో పాలక పార్టీ నాయకుల ప్రోద్బలంతో పోలీసు స్టేషన్‌లోనే దళిత యువకునికి శిరోముండనం, ప్రకాశం జిల్లాలో మాస్క్ లేదన్న పేరిట దళిత యువకుడ్ని చావబాదడం వంటి దారుణాలకు కొనసాగింపుగా ఈ రెండు ఘటనలు జరిగాయి. దోషులపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకొని అక్రమాలను అడ్డుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోంది.

(పెనుమల్లి/మధు)
రాష్ట్ర కార్యదర్శి